
పైసా
వసూల్
@ కుబేరాయనమః
986 UDY
విజయార్కె

# పైసా వసూల్ @ కుబేరాయనమః

## విజయార్కె



**వే**ల సంవత్సరాల క్రితం శ్రీవేంకటేశ్వరుడు కుబేరుడి దగ్గర తన కల్యాణానికి అప్పు చేసినప్పుడు కుబేరుడికి వ్రాసి ఇచ్చిన అప్పుపత్రం ( ప్రామిసరీ నోటు ) అని చెప్పబడుతున్న దేవనాగరి లిపిలో లోహపురేకు మీద రాసివున్న ఈ పత్రాన్ని వరాహస్వామి పీటం క్రింద భద్రపరిచినట్టు చెబుతారు.

నెట్ లో ( సోషల్ మీడియా లో ) దొరికిన సమాచారం ఆధారంగా...

వైభవ్  కు గాలిలో తేలిపోతున్నట్టుంది.కానీ  తాను నిజంగా గాలిలోనే తేలిపోతున్నట్టు అర్థమయ్యేసరి ముచ్చెమటలు మూడు సెంటీమీటర్ల మేరకు బాడీని ఆక్రమించుకున్నాయి. కొత్తగా కొన్న

జాగ్వార్ లో లాంగ్ డ్రైవ్ అనుభవాన్ని సెల్ఫీలో బంధించి వాట్సాప్ లో ఫేస్ బుక్ లో ఇన్ స్టాగ్రామ్ లో ట్విట్టర్ లో పోస్ట్ చేద్దామనుకున్నారు.

షో రూమ్ నుంచి కారును రోడ్డు మీదికి తీసి కొబ్బరికాయలు గట్రా కొట్టే అలవాటు లేనందున డైరెక్ట్ గా కాసేపు లాంగ్ డ్రైవ్ చేసి తన ఫియాన్సీకి ఫోన్ చేసి " తనను రెడీగా " ఉండమని చెప్పి తనతో పాటు ట్యాంక్ బండ్ కు వెళ్లి ఓసారి బుద్ధుడిని పలకరించి వద్దామనుకున్నాడు.కుడికాలును యాక్సిలేటర్ మీద పెట్టి " హలో " అని పలకరించేలోపే పికప్ వేకప్ కాల్ లా పెద్ద సౌండ్ తో దూసుకువెళ్లింది.

కారు రోడ్డు మీద దూసుకువెళ్లడం...విమానంలా పరుగులు తీయడం వాకే ...కానీ విమానం టేకాఫ్ తీసుకున్నట్టు పైకి లేవడం ఏమిటి ? వైభవ్ చూస్తూ ఉండగానే కారు బేగం పేట ఫ్లై ఓవర్ ఎక్కి ..అక్కడి నుంచి ఫ్లై అయ్యింది...విమానం టేకాఫ్ తీసుకున్నట్టు..మెల్లిగా పైకి లేచింది.

ఒకప్పటి బేగం పేట ఎయిర్ పోర్ట్ ముందు నుంచి వెళ్తున్నందున..ఏమయినా ఆత్మ జాగ్వార్ లోకి దూరి సింబాలిక్ గా గాలిలోకి ఎగిరిందా అన్న అనుమానం వచ్చింది.అనుమానం అరవై కిలోమీటల స్పీడ్ లో ఉండగానే నిజం నూటా ఎనభై కిలో మీటర్ల స్పీడ్ లో పైకి లేచి పైపైకి వెళ్తూనే వుంది.

కెవ్వుకెవ్వుమని కేక వేయడనికి కూడా ధైర్య సరిపోలేదు.తన కేకకు ఎక్కడ కారు కొండపడిపోతుందా అన్న భయం మిల్లీమీటర్ నుంచి మొదలై కిలోమీటర్ వరకూ సా...గిం...ది.

భయం,తో కెవ్వున కేక వేయాలో అలాగే స్పృహ తప్పి పడిపోవాలో కూడా అర్థం కానీ సిట్యుయేషన్ లో వుండిపోయాడు.ఒక్కసారి తాను డ్రైవ్ చేస్తూ కల కంటున్నానేమో అనే భ్రమలో కారు గ్లాసెస్ కిందికి దించి కళ్ళు తిరిగిపడిపోయే పరిస్థితి తెచ్చుకున్నాడు. ఎందుకంటే తాను కల కనడం లేదు... తాను చూస్తున్నది నిజం.. కారు రయ్ మంటూ విమానం టేకాఫ్ తీసుకున్నట్టు పైకి వెళ్తుంది.యాక్సిలేటర్ నుంచి కాలు తీసేసాడు చిన్న ఆశతో ..అయినా నో యూజ్ ...కారు వెళ్తూనే వుంది.

" తను జాగ్వార్ కారు కొన్నాడు..డ్రైవ్ చేయడానికి బయటకు తీసాడు...డీజిల్ కూడా కొద్దిగానే కొట్టించాడు..జస్ట్ టెస్ట్ డ్రైవ్ మాత్రమే కదా అని.

వైభవ్ మనసులో ఏదో అనుమానం తంతుంది.ఒక్కసారిగా తలా బయటకు పెట్టిన వైభవ్ కు చల్లగా ఏదో తగిలింది.తీరా కళ్ళు నులుముకుని మరీ చుస్తే ఓ మేఘం బయటకు పెట్టిన తలను టచ్ చేసుకుంటూ వెళ్ళింది. అక్కడక్కడా మేఘాలు వాకింగ్ చేస్తున్నట్టు వున్నాయి.

తాను రాజమౌళి సినిమాను చూస్తున్నాడా ? గ్రాఫిక్స్ రెచ్చిపోయి మరీ తన విశ్వరూపం చూపించినట్టు..అక్కడక్కడా

మేఘాలు...మెల్లిమెల్లిగా మేఘాలు కిందికి వెళ్లాయి.అంటే తన కారు పైకి పైపైకి వెళ్తుంది.
కొంపదీసి తాను పైకెళ్ళడం లేదు కదా? తనకు భూమ్మీద నూకలో ,బాస్మతి రైసో చెల్లిపోలేదు కదా ? ఒక్కసారిగా అతని మెదడు మొద్దుబారింది.తల ఫ్రీజర్ లో ఫ్రీజ్ చేసినట్టు అనిపించింది.ఎక్కడో లీలగా " నారాయణ ...నారాయణ " అన్న మాటలు వినిపిస్తున్నాయి.ఒక వ్యక్తి కనిపించాడు అచ్చం తెలుగు సినిమాల్లో నారదుడిలా...
తన జాగ్వార్ కారు ఆ వ్యక్తి పాక్ నుంచే వెళ్తోంది.సడెన్ బ్రేక్ తో కారు ఆపాలనుకున్నాడు.అంతలోనే " తనకు క్రాక్ (పిచ్చి) కాకపోతే ఏ బ్రేక్ వేసినా కారు ఆగదని గుర్తుకొచ్చి తల బయటకు పెట్టి ఆ వ్యక్తి వైపు చూసి " ఎక్స్ క్యూజ్ మీ " అన్నాడు.అతను వైభవ్ వంక చూసి మందహాసంతో తన వైపు ఓ లుక్కిచ్చి " నారాయణ నారాయణ " అనుకుంటూ గాల్లోని నడుచుకుంటూ వెళ్తున్నాడు.
" లాభం లేదు ఇలాగే ఉంటే తనకు మెంటలెక్కడం కన్ఫర్మ్ " అనుకున్నాడు.సరిగ్గా అప్పుడే విచిత్రంగా కారు ఎంట్రన్స్ లోకి వచ్చింది...
పెద్దపెద్ద ద్వారాలు ...అవి వాటంతటవే తెరుచుకున్నాయి.కారు లోపలి వెళ్తుంటే అక్కడి వాతావరణాన్ని చూసి బిత్తరపోయాడు..సీనియా సెట్టింగ్ లా వుంది.ఎక్కడో చదివిన

గంధర్వలోకం సెట్టింగ్ లా...

కారు వేగంగా వెళ్లి ఒకచోట ఆగింది.

హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుని కారు తలుపులు తెరుచుకుని బయటకు వచ్చి " నేనెక్కడ వున్నాను..ఎక్స్ క్యూజ్ మీ ..నన్నెవరూ ఇక్కడికి తీసుకువచ్చారు ? అని గొంతెత్తి అరిచి అడిగాడు

" నేనే " అన్న మాటలు వినిపించాయి.రీసౌండ్ లా..

" నేనే ? అంటే

" కుబేరుడిని "

ఒక్కక్షణం షాకయ్యాడు ...ఫ్రీజయ్యాడు వైభవ్

***

సీన్  కొద్దిగా షాట్ బై షాట్ అర్థం అవుతుంది.అయినా అవ్వనట్టు ఎక్స్ ప్రెషన్ పెట్టి

" ఈ పేరు ఎక్కడో ఎప్పుడో విన్నట్టు వుంది. " అని వెంటనే " య్యా ..గుర్తొచ్చింది..మా శ్రీవేంకటేశ్వరుడికి అప్పిచ్చిన గంధర్వలోకం బ్యాంకు సీఈఓ మీరే కదా " తెలివిగా మేనేజ్ చేశాను అనుకున్నట్టు అన్నాడు.

" ఇంకా బాగా గుర్తు రావాలంటే నిన్ను గతంలోకి తీసుకు వెళ్తాను .." అంటూ కుబేరుడు తన చేతిని ముందుకు చాచాడు..పథ విఠలాచార్య సినెమాలోలా లేటెస్ట్ రాజమౌళి సినిమాలోని గ్రాఫిక్ లా చేయి పెద్ద సైజు లో కనిపించింది.తాను మినియేచర్ లా

వున్నాడు.ఎదో బొమ్మను చేతిలోకి తీసుకున్నట్టు వైభవ్ ను తన గుప్పిట్లోకి తీసుకున్నాడు.
"సర్ కుబేర గారు....నాక్కాస్త ఊపిరి ఆడనివ్వండి.మీ చేతివ్రేళ్ళు ఒక్కో చెట్టులా వున్నాయి,అవెక్కడ తగిలి ఏ పార్ట్ దమగె అవుతుందేమోనని భయపడి చస్తున్నా..."అరిచాడు కీచుగొంతుతో.
కుబేరుడు వైభవ్ ని తన పెదవుల దగ్గరికి తీసుకుని అతని తలను పక్కకు తిప్పి అతని చెవిలో చెప్పాడు..." భయపడకు మానవా..నా అప్పు వడ్డీతో తీర్చేవరకూ నీ ప్రాణాలకు పూచీ నాది... "
కుబేరుడి చేయి ఆకాశంలో నుంచి మేఘాలను చీల్చుకుంటూ కిందికి సా...గు...తోం....ది.
కుబేరుడి చేతి వ్రేళ్ళ సందుల్లో నుంచి కిందికి చూస్తుంటే వైభవ్ కళ్ళు గిరగిరా తిరుగుతున్నాయి.
మధ్యలో ఆకాశంలో సముద్రం పైనుంచి వెళ్తోన్న  ఓ విమానాన్ని జస్ట్ లో మిస్సయ్యింది.
" నాకు మెల్లిమెల్లిగా గతం గుర్తొస్తున్నట్టు వుంది.నన్నొదిలెయ్ కుబేరా? అని వెంటనే నాలిక్కర్చుకుని " వద్దొద్దు వదిలేయమంటే అలాగే పుసిక్కున వదిలేస్తే కిందపడి పీస్ పీస్ అయి  ఫోరెన్సిక్ కు కూడా దొరక్కుండా పోతాను " అన్నాడు.
కుబేరుడి చేయి తిరుమల కొండ వరకూ వచ్చింది.
అప్పుడే స్వామివారి సేవకు వేళవుతుంది.కళ్ళు అనుకుని స్వామి వారిని మనసులోనే ధ్యానించి వైభవ్ ను తిరుపతి దివ్యక్షేత్రంలో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Paisa+Vasul**

* * *